# AMARA VEERULA CHIHNAM NAMAKARANA SADHANA SAMITHI


P.J. Suri
98494 31998

A. SyamMohan
98854 74999

B. KishanLal
93930 00692

D.Laxminarayan Goud
83744 42270

T. Siddulu
94401 45211

E.YadagiriRao
98498 06929

N.Vinay Kumar Mudiraj
98482 88458

Gone Prakash Rao
98487 66000


Date:________

గౌరవనీయులైన రేవంత్ రెడ్డి గారి

ముఖ్యమంత్రి, తెలంగాణ రాష్ట్రం

విషయం :- గన్ పార్క్ లోని తెలంగాణ అమరవీరుల చిహ్నంపై నామకరణం గురించి..

ఆర్యా,

హైదరాబాద్ లోని గన్ పార్క్ లో ఫిబ్రవరి 14 1970లో ఆనాటి హైదరాబాద్ మున్సిపల్ మేయర్ ఎన్ లక్ష్మీనారాయణ ముదిరాజ్  అమరవీరుల స్థూపానికి శంకుస్థాపన చేశారు. పోలీసు నిర్బంధం(144 సెక్షన్)లో శంకుస్థాపన జరిగింది. ఆ రోజు పోలీసులు లాఠీచార్జ్ చేసి ఆ తర్వాత టియర్ గ్యాస్, ఓపెన్ ఫైర్ చేయటం జరిగింది. (కేశవరావు జాదవ్, పద్మనాభం..కార్పొరేటర్, హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్, గోనె ప్రకాష్ రావు, విద్యార్థి సంఘ ఉపాధ్యక్షుడు, డిగ్రీ కాలేజీ, మంచిర్యాల, వెంకటేశ్వర యాదవ్, తెలంగాణ ప్రజా సమితి రాష్ట్ర నాయకుడు, గోల్డెన్ ప్రెస్, గౌళిగూడలో ఉన్నాము)

1972 స్మృతి వీరుల చిహ్నం నిర్మాణం ప్రారంభం కాగా యెక్క యాదగిరికి పని అప్పగించారు. అయితే నిర్మాణం జరిగినా ఆవిష్కరణ జరగలేదు. 1973 చివరలో పూర్తి అయింది. అయితే అప్పటి నుంచి ఇప్పటి వరకు నివాళులు అర్పిస్తున్నా అక్కడ స్థూపం మాత్రమే ఉండగా... దాని మీద ఎలాంటి పేరు లేదు. శిలా ఫలకం ఏమి లేకపోగా దాని మీద ఆనవాళ్లు లేవు. పేరు లేకపోగా దాని ప్రారంభోత్సవం కూడా జరగలేదు. మొదట్లో దాని చుట్టు తడకలు కట్టి ఉండేవి ఆ తర్వాత అవి పాతపడి తొలగిపోగా అలాగే వదిలేశారు.

అంతకు ముందు 1969 జనవరిలో తెలంగాణ హక్కుల కోసం ఖమ్మంలో రవీంద్ర నాథ్ ఆమరణ నిరాహార దీక్ష ప్రారంభించారు. తెలంగాణ యువతకు ఉద్యోగాలు దక్కడం లేదని, కేవలం ఆంధ్రావాళ్లు ఉద్యోగాలు తీసుకోవడంతో... హక్కుల పరిరక్షణ కోసం సేఫ్

గార్డ్స్ కల్పించాలన్నది ఆయన డిమాండ్. ఆయనకు మద్దతుగా తెలంగాణ రాష్ట్రంలోని 9 జిల్లాల్లో అన్ని కాలేజీల విద్యార్థులు తరగతులను బహిష్కరించి, ఉద్యమంలో పాల్గొన్నారు. రిలే నిరాహార దీక్షలు చేపట్టారు.

అప్పటి ముఖ్యమంత్రి శ్రీబ్రహ్మానంద రెడ్డిగారు విద్యార్థుల ఉద్యమంపై అక్రమ అరెస్టులు, పోలీసు నిర్బంధం, కాల్పులు జరిగాయి. విద్యార్థుల ఉద్యమాన్ని అణచివేసే యత్నం చేయటంతో... ఉద్యమం తీవ్రమై హక్కుల కోసం మొదలైన ఉద్యమం మార్చి నెల నుంచి ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంగా మారింది.

మార్చి 8వ తేదీన హైదరాబాద్ రెడ్డి హాస్టల్ లో 10 వేల మందితో సమావేశం జరిగింది. భారీ సంఖ్యలో విద్యార్థులు రావటంతో అబిడ్స్ ఇతర ప్రాంతాల్లో ట్రాఫిక్ జామ్ అయింది. ఈ సమావేశంలో మర్రి చెన్నారెడ్డి తెలంగాణ ప్రజా సమితి(టిపిఎస్) అధ్యక్షుడుగా ఎన్నికయ్యారు. సాయంత్రం బహిరంగ సభ నిర్వహించారు. ఆ సభలో ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం ఏక వాఖ్య తీర్మానం చేయటం జరిగింది.

1968లో గాంధీ మెడికల్ కాలేజీ(బషీర్ బాగ్) విద్యార్థి సంఘ ప్రధాన కార్యదర్శిగా ఉన్న మల్లిఖార్జున్... 1968 నవంబర్ లో ఉస్మానియా విశ్వవిద్యాలయం ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయ్యారు. ( ఆనాడు తెలంగాణ ప్రాంతంలో కేవలం ఉస్మానియ యూనివర్శిటీ మాత్రమే ఉంది) విద్యార్థి సమస్యల మీద కమిటీ ఎన్నిక చేయగా దానికి ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయ్యారు. 1969 మార్చి 8న తెలంగాణ స్టూడెంట్ యాక్షన్ కమిటి అధ్యక్షుడుగా మల్లిఖార్జున్ ఎన్నికయ్యారు.(తెలంగాణ ప్రజా సమితి అనుబంధ విద్యార్థి విభాగం)

ఈ తెలంగాణ ఉద్యమ పరిణామమే 1956 నుంచి 1971 సెప్టెంబర్ వరకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రులుగా నీలం సంజీవరెడ్డి, దామోదరం సంజీవయ్య, కాసు బ్రహ్మానంద రెడ్డిలు ముఖ్యమంత్రులుగా ఉండగా... తెలంగాణ వారికి అవకాశం రాలేదు.

1971లో జరిగిన పార్లమెంటు ముందస్తు ఎన్నికల్లో తెలంగాణలోని 14 లోకసభ సీట్లలో తెలంగాణ ప్రజా సమితి(పార గుర్తు) పది మంది గెలిచారు. దేశమంతటా ఇందిరాగాంధీ గారి ప్రభంజనం ఉన్నా... తెలంగాణలో తెలంగాణ ప్రజా సమితి హవా కనపడింది. టిపిఎస్..10, కాంగ్రెస్..3, సిపిఎం..1.( 1977 వరకు తెలంగాణలో 14 లోకసభ స్థానాలు ఉండగా, 1977 నుండి 2009 వరకు 15... 2009 నుంచి 17 లోకసభ స్థానాలు ఉన్నాయి)

ఎన్నికల తర్వాత తెలంగాణ ప్రజా సమితి కాంగ్రెస్ లో విలీనం అయింది. ఆనాటి ఒప్పందంలో భాగంగా తెలంగాణ ప్రాంతానికి మొదటిసారి సిఎం పదవి దక్కింది. ముఖ్యమంత్రిగా పివి నరసింహారావు బాధ్యతలు చేపట్టారు.

1972లో శ్రీమతి ఇందిరాగాంధీ మంత్రివర్గంలో గడ్డం వెంటస్వామి కేంద్ర డిప్యూటీమంత్రిగా బాధ్యతలు చేపట్టారు.(1967,1971 మరియు1977 సిద్ధిపేట ఎంపిగా) పది టిపిఎస్ ఎంపిలు, ముగ్గురు కాంగ్రెస్ ఎంపీలలో కేవలం గడ్డం వెంకటస్వామికి మంత్రిగా అవకాశం దక్కింది.

జి రాజారాం.. నిజామాబాద్ జిల్లా, టి.అంజయ్య..హైదరాబాద్, టి. హయగ్రీవచారి.. వరంగల్, అచ్యుత్ రెడ్డి.. మహబూబ్ నగర్, మాణిక్ రావు...తాండూర్, వీరంతా తెలంగాణ ప్రజా సమితి తరపున ఉద్యమంలో పాల్గొన్నారు. అప్పటి వరకు వీరు ఎమ్మెల్యేలుగా ఉన్నా ఏ పదవి దక్కలేదు. తెలంగాణకు సిఎం పదవి దక్కిన తర్వాతనే వీరికి మంత్రి పదవులు వచ్చాయి.

1956 నుంచి 1971 సెప్టెంబర్ వరకు నిజామాబాద్ జిల్లా నుంచి మంత్రివర్గంలో స్థానం లేదు. 15 ఏళ్ల తర్వాత మొదటిసారి జి రాజారాంకు మంత్రి పదవి దక్కింది. జి రాజారాం 1957 నుంచి ఎన్నికవుతున్నారు.

ఎం మల్లిఖార్జున్ విద్యార్థి సంఘ నాయకుడిగా ఉండి 1971, 1977లో మెదక్ లోకసభ ఎంపిగా ఎన్నికై 1980లో ఇందిరాగాంధీ మంత్రివర్గంలో రైల్వే శాఖ డిప్యూటీ మంత్రిగా ఉన్నారు.

1978 మార్చి.. 1980 అక్టోబర్ వరకు మర్రి చెన్నారెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉండగా... 1980 అక్టోబర్ ...1982 ఫిబ్రవరి వరకు టి అంజయ్య ముఖ్యమంత్రిగా కొనసాగారు. 1989 డిసెంబర్ నుండి 1990 డిసెంబర్ వరకు మర్రి చెన్నారెడ్డిగారు రెండోసారి ముఖ్యమంత్రిగా కొనసాగారు.

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత జరిగిన మొదటి శాసనసభ సమావేశాల్లో అమరవీరుల ఆత్మలకు శాంతి కలగాలని కోరుతూ ఒక తీర్మానం ఆమోదించాలని అప్పటి ప్రతిపక్ష నాయకుడు జానారెడ్డి ప్రతిపాదించారు. శాసనసభలో జానారెడ్డి తీర్మానాన్ని ఆమోదించి అమరవీరుల ఆత్మకు శాంతి కలగాలని ఐదు నిమిషాల పాటు మౌనం పాటించారు. అయితే పది సంవత్సరాల పాటు అధికారంలో ఉన్న చంద్రశేఖర రావు ప్రభుత్వం 1200 మంది అమరవీరుల నుండి కేవలం 460 మందిని మాత్రమే గుర్తించి ఆర్థిక సహాయం చేశారు. కొందరికి ఉపాధి కల్పించారు. ఇప్పుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మిగతా అమరవీరులు అంటే 700 పైన అమరవీరులను గుర్తించి వారి కుటుంబాలకు ఆర్థిక సహాయం చేసి... ఉపాధి కల్పించాలి.

ఆనాటి నుంచి ఇప్పటి వరకు గన్ పార్క్ లోని చిహ్నం మీద నామకరణ ఫలకం లేదు. తెలంగాణ ఉద్యమం నుంచి వచ్చిన వారు ముఖ్యమంత్రులు, కేంద్రమంత్రులు, రాష్ట్రమంత్రులుగా ఉన్నా నామకరణ ఫలకం ఏర్పాటు చేయలేదు. ఇలా చేయక పోవటం శోచనీయం.

చివరగా మా విజ్ఞప్తి... అమరవీరుల స్థూపంపై ఒక శిలా పలకం ఏర్పాటు చేయాలి. ఆనాటి శిల్పి ఎక్కా యాదగిరిని గుర్తించి 300 గజాల స్థలం, ఒక కోటి రూపాయల ఆర్థిక సాయం ప్రకటించటం హర్షణీయం. అదే రీతిలో గన్ పార్క్ స్థూపంపై నామకరణ ఫలకం ఏర్పాటు చేసి, నాటి(1969 నుండి1971వరకు)

నేటి(ఆత్మహత్య చేసుకున్నవారిని గుర్తించి) అమరవీరులను గుర్తించి ఈ కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో వారి కుటుంబాలకు ఆర్థిక, ఉద్యోగ, నివాస సదుపాయాలు కల్పిస్తారని.. ఆ కుటుంబాలకు న్యాయం చేస్తారని ఆనాడు తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్నవారిగా మీ దృష్టికి తీసుకొస్తున్నాం.

ఇట్లు

అమరవీరుల చిహ్నం నామకరణ సాధన సమితి

P. J. Suri , A Sham Mohan, B Kishan Lal, D. Lakshmi Narayan Goud

T Siddulu, E.Yadagiri Rao, N. VinayKumar Mudiraj, Gone Prakash Rao